సీఎం జగన్‌కే అన్నివర్గాల మద్దతు

● ఎన్నికల ప్రచారంలో నరసన్నపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కృష్ణదాస్

జలుమూరు: మహిళలు, కార్మికులు, కర్షకులు, యువత, ఉద్యోగులతోపాటు అన్నివర్గాల మద్దతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కరవంజ, గుగ్గిలి పంచాయతీలలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని నమ్మిన ఏకైక సీఎం జగన్ అన్నారు. రైతు ప్రయోజనం దృష్ట్యా గ్రామస్థాయిలోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తన దశ నుంచి పంట అమ్మకాలు వరకూ అన్ని ప్రయోజనాలు చేకూర్చిన జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ధర్మాన రాందాస్, ధర్మాన రామలింగం నాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు, సర్పంచ్‌లు జుత్తు నేతాజీ, కె.కూర్మారావు, నాయకులు ఎస్వీ రమణ, చింతు మాస్టార్, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారు పైడి వితలరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణ, సోషల్ మీడియా కన్వీనర్ బొల్ల హేమరాజు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు దామ మన్మథరావు, బుక్కా లక్ష్మణరావు, వెలమల అసిరినాయుడు, వాన నాగేశ్వరరావు, దుంగ ప్రసాద్, మూకళ్ల సత్యం, ధర్మాన రమణమూర్తి, బసవ రమణ ఉన్నారు.



జలుమూరు: కరవంజలో వేతనదారులతో మాట్లాడుతున్న కృష్ణదాస్

దాసన్న, తిలక్‌లను గెలిపించండి



జలుమూరు: చల్లవానిపేటలో మాట్లాడుతున్న పేరాడ రమేష్

జలుమూరు: రానున్న ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలపించాలని శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి సోదరుడు పేరాడ రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ మంచు చంద్రయ్య కోరారు. కొమనాపల్లి, నగిరికటకం, అల్లాడ, చల్లవానిపేట, శ్రీముఖలింగం, మర్రివలస గ్రామాల్లో శనివారం పర్యటించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులను కలిసి ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా పేరా డ తిలక్ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశా రు. ఎంపీపీ వాన గోపి, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయు డు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారు పైడి వితలరావు, బీవీ రమణ, కె.హరిప్రసాద్, వాన నాగేశ్వరరావు, కల్యాణం శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రచార పర్వం

వైఎస్సార్‌సీపీకే చేనేత కార్మికుల మద్దతు



నరసన్నపేట: దూకులపాడులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తున్న మంచు చంద్రయ్య

నరసన్నపేట: చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివిధాలా ఆదుకున్నారని ఏపీరాష్ట్ర చేనేత అభివృద్ధిసంస్థ, సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మంచు చంద్రయ్య అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకే చేనేత కార్మికుల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. దూకులపాడు, ముద్దాడపేట, ఈదులవలస, ఆదివరపుపేట, నడగాం, నగిరికటకం గ్రామాల్లో పర్యటించి చేనేత కార్మికుల కుటుంబాలకు కలిశారు. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు మోసాలకుబలికావద్దని చేనేత కార్మికుల కుటుంబాలను కోరారు. వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం మండల అధ్యక్షుడు ఎనుకోటి నీలకంఠం, నాయకులు మానిల శివ, ఉప్పు గణపతిరావు ఉన్నారు.

టీడీపీ మేనిఫెస్టో అసత్యాలచిట్టా

కోటబొమ్మాళి: టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో అసత్యాలచిట్టా అని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకట రమణారావు, మండల నాయకులు అన్నెపు రామారావు, రోణంకి మల్లేశ్వరరావు తదితరులు కస్తూరిపాడు, గంగుపేట, కొబ్బరిచెట్లపేట, జగ్గయ్యపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమానికి కృషి చేసిన వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్ గొరివెల్లి గోవిందరావు, నాయకులు ఎస్.వినోద్, బమ్మిడి శ్రీనివాస్, బల్లి కామరాజు, కోతి చిన్నారావు, ధనుంజయరావు ఉన్నారు.



కోటబొమ్మాళి: కస్తూరిపాడులో ప్రచారం చేస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించండి

సారవకోట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య కోరారు. కోదడ్డపనస, గడ్డిపేట, కొత్తూరు, చోడసముద్రం, సింగంవలస, బొంగాడిపేట, సోమయ్యపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్ బాడాన కృష్ణారావు, శంకరబాబు, బాబూరావు, షణ్ముఖరావు, పార్టీ నాయకులు వరుదు వంశీకృష్ణ, యాళ్ల శ్యామసుందరరావు, చిన్నాల లక్ష్మీనారాయణ నాయుడు, నిక్కు కృష్ణారావు, మామిడి కాంతారావు, బోర శ్రీరామూర్తి, సూరపు కోటి ఉన్నారు.

టీడీపీ మాయ మాటలను నమ్మొద్దు

టెక్కలి: టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీలోని పలు వీధుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పంచాయతీ సర్పంచ్ జి.సుజాత, ఎంపీటీసీ సభ్యుడు పి.హేమలత, నాయకులు చింతాడ గణపతి, పి.చంటి, హేరంబో, గోపినాథ్‌బెహరా, ఎస్.సాబతో, ఎస్.సోమేశ్వరరావు, వై.అనంతయ్య, కె.తిరుమల, ఎ.రవి, హెచ్.లక్ష్మణరావు, టి.లోకేశ్వరరావు, వి.అశోక్, డి.రంగబాబు, ఆర్.కృష్ణారావు, పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు పాల్గొన్నారు.



సారవకోట: బొంగాడిపేటలో ప్రచారం చేస్తున్న కృష్ణ చైతన్య



టెక్కలి మేజర్ పంచాయతీలో ప్రచారం చేస్తున్న చింతాడ మంజు, సర్పంచ్ సుజాత

• పోలవరం గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు డి.కూర్మారావు, నాయకులు బి.డిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే బొరిగిపేట గ్రామంలో పార్టీ నాయకులు డి.కామన్న, ఎస్.హరి నారాయణ, తుపాన్‌రావు, రాజు తదితరులు ఇంటింటా ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.



టెక్కలి: పోలవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఫ్యాన్ గుర్తు ప్రజలకు అండ: దువ్వాడ శ్రీనివాస్



సంతబొమ్మాళి: వడ్డితాండ్రలోని థర్మల్ వ్యతిరేక పోరాట రిలే నిరాహారదీక్ష శిబిరంలో కూర్చున్న దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: ఫ్యాను గుర్తు ప్రజలకు అండ అని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆరికివలస, చెట్లతాండ్ర, కోటపాడు, దండుగోపాలపురం, వడ్డితాండ్ర పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్లలో అర్హులందరికీ సంక్షేమాన్ని చేరువ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో అండగా నిలవాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు కోరారు. థర్మల్‌ప్లాంట్ వ్యతిరేక ఉద్యమంలో మీతో పాటు పోరాడనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు కుతంత్రాలకు, రాజకీయాలకు పింఛన్‌దారులు ఇబ్బంది పడు తున్నారన్నారు. ఎండల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని క్షమించమ్మా అంటూ వృద్ధుల కాళ్లను ఇత్తడి ప్లేట్లో పెట్టి దువ్వాడ నీటితో కడిగారు. వడ్డితాండ్రలోని థర్మల్ వ్యతిరేక దీక్ష శిబిరంలో శ్రీనివాస్ కూర్చొని మద్దతు ప్రకటించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యవతి, పీఏసీఎస్ అధ్యక్షు డు కెల్లి జగన్నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, పార్టీ నాయకులు మార్పు నాగభూషణరావు, పొందల రామకృష్ణ, కోత ఇందిర, పంగ రామయ్య, పంగ అప్పన్న, అనంత్ హన్నురావు, కారుణ్యకర్తో, పి.రవికుమార్‌రెడ్డి, ఎస్.రామిరెడ్డి, పి.రాజశేఖర్, ఎం.అప్పారావు, నక్క భీమారావు, బి.మోహన్‌రెడ్డి, జె.బాబురావు, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.రాంరెడ్డి, సవరయ్య, ఎస్.వెంకటేష్, ఎల్.రాములు, బి.సుధాకర్, ఎన్ని మన్మథరావు, జె.దశరథరెడ్డి, అప్పారావు, శ్రీరంగం వీరాస్వామి ఉన్నారు.

ప్రజాభిమానం జగన్ సొంతం

● ధర్మాన కృష్ణదాస్



ప్రచారంలో మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్

పోలాకి: ప్రజాభిమానం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంతమని.. అందుకు సిద్ధం సభలకు లక్షలాదిగా హాజరవుతున్న జనమే సాక్ష్యమని నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం ఉదయం మండలంలోని కుసుమ పోలవలస, చీడివలస పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో మంచి చేసిన మనిషిగా జగన్ కొలువై ఉన్నారని అన్నారు. అన్నివర్గాలకు మేలు చేసిన జగన్‌ను ప్రజల నుంచి వేరు చేయడం ఎవరికి సాధ్యం కాదన్నారు. ఎన్నికల ముందు జెండాలన్నీ జతకట్టి కూటమిగా వస్తున్న నాయకులు ఇస్తున్న హామీలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, వైస్ ఎంపీపీ కోట అప్పారావు, కలగదండు తాతారావు, యువజన విభాగం అధ్యక్షుడు రెంటి కోట త్రినాథరావు చింతు రాఘవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కల్లేపల్లి లక్ష్మణరావు, స్థానిక నాయకులు రావాడ అప్పలరాజు, పాగోటి నందేశ్వరరావు, డాక్టర్ ముద్దాడ రాము, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు బావన వైకుంఠరావు, మెండ రామకృష్ణ, వై.వి.రమణ ఉన్నారు.

ఉత్సాహంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం

● ఆసక్తి చూపిన ఉద్యోగులు

నరసన్నపేట: ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉద్యోగులు ఆసక్తి చూపారు. నరసన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గ స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాలకు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది కోసం వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో శనివారం పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లు, హోం ఓటింగ్‌లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. శనివారం 826 మందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం ఇవ్వగా.. సమయం ముగిసేసరికి 790 మంది సద్వినియోగం చేసుకున్నారు. అయితే నరసన్నపేటకు చెందిన పోలింగ్ కేంద్రంలో సరైన ఏర్పాట్లు లేక పోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు. పోస్టల్ బ్యా లెట్‌ను వేసేందుకు ప్రైవసీ లేక పోవడంతో బహిరంగంగానే ఓటును వేయాల్సి వచ్చింది. ఆర్‌వో రామ్మోహనరావు ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలించి సిబ్బందికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. స్థానిక సీఐ బి.ప్రసాదరావు, ఎస్ఐ అశోక్‌బాబు, ఏఎస్ఐ తులసీనాయుడు బందోబస్తు నిర్వహించారు. నరసన్నపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిపై ఆరా తీశారు.

144 సెక్షన్ అమలు

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని నరసన్నపేట ఎస్ఐ అశోక్ బాబు, తహసీల్దార్ కనకారావులు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వారిని వారు మాత్రమే లోనికి అనుమతిస్తున్నట్టు చెప్పారు. అలాగే కాలేజీ రోడ్డులో ఎటువంటి వాహనాలకు అనుమతి ఇవ్వమన్నారు.



నరసన్నపేట: పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి క్యూలో ఉన్న ఉద్యోగులు



నరసన్నపేట: పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్న కృష్ణదాస్

టెక్కలి నియోజకవర్గంలో..

టెక్కలి: నియోజకవర్గంలో పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ శనివారం నుంచి మొదలైంది. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలో టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల పరిధిలోని ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నా రు. నాలుగు రోజుల పాటు జరగనున్న పోలింగ్ ప్రక్రియలో భాగంగా మొత్తం 2906 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాల్సి ఉంది. మొదటి రోజు 862 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల పరిశీలకు డు సందీప్‌కుమార్, రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ పోలింగ్ ప్రక్రియను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ప్రత్యేక పోలీసు బలగాలు బందోబస్తు నిర్వహించాయి.



టెక్కలి: పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు సందీప్‌కుమార్, ఆర్వో నూరుల్ కమర్

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ హయాంలోనే శిష్టకరణాలకు గుర్తింపు



మాట్లాడుతున్న సదాశివుని కృష్ణ

నరసన్నపేట: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే శిష్టకరణాలకు తగిన గుర్తింపు వచ్చిందని శిష్టకరణ సంఘ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకున్నారని పేర్కొన్నారు. శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణతో పాటు సంఘ ప్రతినిధులు ఎస్.ప్రభాకరరావు, ఆర్.శ్రీధర్ (బుజ్జి) శనివారం విలేకరులతో మాట్లాడారు. తమ సామాజికవర్గానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును వివరించారు. తమను బీసీల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చేర్చారన్నారు. ఆయన తనయుడు..ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శిష్టకరణ కుటుంబాల్లో ఉన్న పేదలకు పింఛన్లు, అమ్మఒడితో పాటు అనేక పథకాలు అమలు చేసి రూ. 12 కోట్ల మేరకు ప్రయోజనం చేకూర్చారన్నారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో ఈవిధంగా ప్రయోజనం పొందలేదని చెప్పారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ప్రతీ శిష్టకరణ కుటుంబం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నరసన్నపేట ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా పేడాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో ఆశ కార్యకర్త!



ర్యాలీలో ఆశ కార్యకర్త ప్రేమకుమారి (సర్కిల్‌లో ఉన్న ఆమె)

నందిగాం: మండలంలోని శివరాంపురం గ్రామంలో శుక్రవారం టీడీపీ నాయకులు నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో స్థానిక ఆశ కార్యకర్త సనపల ప్రేమకుమారి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీల్లో ఆశ కార్యకర్తలు పాల్గొనకూడదనే నిబంధన ఉంది. అయితే ప్రేమకుమారి వాటిని పట్టించుకోకుండా గ్రామంలో అచ్చెన్నాయుడు నిర్వహించిన ప్రచార ర్యాలీలో పాల్గొనడం నిబంధనలు ఉల్లంఘించడమేనని, దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

పంచాయతీ ఈఓపై ఫిర్యాదు

కోటబొమ్మాళి: తనను లైంగికంగా వేధిస్తున్నాడంటూ కోటబొమ్మాళి ఇన్‌చార్జి పంచాయతీ ఈఓ చింతాడ సన్యాసిపై అదే పంచాయతీ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్న ఓ మహిళ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ అలీ తెలిపారు. కాగా, సదరు మహిళ విధులకు డుమ్మా కొడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఎంపీడీఓ పద్మజ అనుమతితో గత నెల 29న మెమో ఇచ్చామని, ఆ కోపంతో తనపై తప్పుడు కేసు పెట్టిందని ఈఓ తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న కృష్ణచైతన్య

సారవకోట: చోడసముద్రం, సింగంవలస గ్రామాలకు చెందిన పలువురు పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. పార్టీ అభ్యర్థుల విజయానికి తమవంతు కృషి చేస్తామని వారు చెప్పారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్ బాడాన కృష్ణారావు, శంకరబాబు, బాబూరావు, షణ్ముఖరావు, నాయకులు వరుదు వంశీకృష్ణ, యాళ్ల శ్యామసుందరరావు, చిన్నాల లక్ష్మీనారాయణ నాయుడు, నిక్కు కృష్ణారావు, మామిడి కాంతారావు, బోర శ్రీరామూర్తి, సూరపు కోటి ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం



మిత్రుడికి సాయాన్ని అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

కోటబొమ్మాళి: పూర్వ విద్యార్థులు ఔదార్యాన్ని చాటుకున్నారు. వింజాంపాడు గ్రామానికి చెందిన దోకి జయలక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించింది. ఈ విషయం జయలక్ష్మి భర్త జగదీష్‌తో కలిసి జర్జంగి పాఠశాలలో 1999లో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులకు తెలిసింది. కష్టాల్లో ఉన్న మిత్రుడికి అండగా నిలవాలని భావించారు. అందరూ కలిసి 55,500 రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని జగదీష్‌కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో గుంట సోమేశ్వరరావు, గొండు నారాయణరావు, బొమ్మాళి సుందరరావు, దోకి నవీన్‌కుమార్ ఉన్నారు.

మళ్లీ మన ప్రభుత్వాన్నే ఏర్పాటు చేసుకుందాం

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం


కాశీబుగ్గ: కొత్తపల్లి గ్రామంలో జన సందోహంతో ప్రచారంలో డాక్టర్ సీదిరి అప్పలరాజు


వజ్రపుకొత్తూరు: అమలపాడులో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు


కాశీబుగ్గ: వృద్ధురాలికి అభివాదం చేస్తున్న డాక్టర్ సీదిరి అప్పలరాజు


కాశీబుగ్గ: అప్పలరాజును ఆశీర్వదిస్తున్న అవ్వ


వజ్రపుకొత్తూరు: పార్టీలో చేరినవారిని కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి సీదిరి

కాశీబుగ్గ: రానున్న ఎన్నికల్లో మరలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని మంత్రి, వైఎస్సార్‌సీపీ పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. మందస మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు జన సందోహం మధ్య జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన కొత్తపల్లి పంచాయతీలో మాట్లాడారు. మందస మండలం అనేది మెజారిటీని తీసుకొచ్చే మండలమని, అటువంటి మండలాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదని తెలియజేశారు. ఇప్పటివరకు ఇచ్చిన పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అనునిత్యం ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మందస మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని నమ్మితే అధోగతి

వజ్రపుకొత్తూరు: టీడీపీని నమ్ముకుంటే రాష్ట్రం అధోగతి పాలవుతుందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని చిన్న రామకృష్ణాపురం, మడేవానిపేట, లింగాలపాడు, అమలపాడు గ్రామాల్లో శనివారం రాత్రి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌లు తుంగాన సుశీల, దున్న రత్నం బాలరాజులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అంటే నమ్మకానికి బ్రాండ్ అన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేశామని తెలియజేశారు. నిరంతరం మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం అమలపాడులో జనసేన, టీడీపీల నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన సుమారు 30 మందికి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ పలాస నియోజకవర్గ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దున్న వీరస్వామి, వైస్ ఎంపీపీ వంక రాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లి జోగారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి దాలయ్య, ఎం.శ్రీనివాసభాగవతార్, ఐ.గణపతిరావు, క్లస్టర్ ఇన్‌చార్జులు దున్న బాలరాజు, బీసీ సెల్ కన్వీనర్ మరడ భాస్కరరావు, కె.అనీల్‌కుమార్, కారాడ గిరి, దున్న ఢిల్లీరావు, కె.మురళి, అట్టాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి


మాట్లాడుతున్న పిరియా విజయ

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం


ఎంజీపురంలో పిరియా విజయకు బొట్టు పెడుతున్న మహిళలు


ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న పిరియా విజయ

సోంపేట: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మండలంలోని ఎంజీపురం, సుంకిడి, మాకన్నపురం, బేసి రామచంద్రాపురం, ఇస్కలపాలేం, రుషికుద్ద గ్రామాల్లో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. నిష్పక్షపాతంగా సంక్షేమాన్ని అందజేసి పేదల ఆర్థిక స్థితిగతులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్చారని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ తడక యశోద, ఇచ్ఛాపురం పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్రయాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ అధ్యక్షుడు బుద్ధాన శ్రీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, సర్పంచ్‌లు తడక జోగారావు, ఎస్.హరీష్, పిన్నింటి ఈశ్వరరావు, బతకల విశ్వనాథం, బట్టి మాధవరావు, పార్టీ నాయకులు జి.ఢిల్లీరావు, బతకల సతీష్, నర్తు తులసీరావు, వినోద్ కుమార్ పండ, మద్దిల లచ్చయ్య, సంది రాజు, కామేశ్వరరావు, బైపల్లి రామారావు, బైపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

‘భవిష్యత్ కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలి’


ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: రాష్ట్ర భవిష్యత్ కోసం రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలోని 20వ వార్డు రత్తకన్న కొండపోలమ్మ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన మేలు, చేసిన అభివృద్ధి వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, వార్డు కౌన్సిలర్లు తాడి ఆది రెడ్డి, చిడిపోతు జగన్నాయకులు, జయరామ్, నీలాపు ఢిల్లి, దక్కత లోకనాథ, టెంక లోకేష్, కృష్ణారావు పాత్రో, సాలిన గంగులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత


మృతుడి భార్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న కార్మికులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కంచరవీధికి చెందిన మాధవ పాత్రో కుటుంబానికి తోటి కార్మికులు ఆర్థిక సాయం అందచేసి ఆదుకున్నారు. గత పది సంవత్సరాలుగా టైల్స్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్న మాధవపాత్రో ఇటీవల అనారోగ్యం కారణంగా చనిపోయారు. దీంతో తోటి కార్మికులంతా స్పందించి శ్రీమంకినమ్మ టైల్స్, మార్బుల్స్ సంఘం యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేల సాయం అందించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మార్పు ఆత్మరావు, కోశాధికారి మంగి గణపతి, కార్యదర్శి ముద్దపు శ్రీరాములు, జీరు పురుషోత్తం, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పలాస విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లైన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. చినబాడం ఫీడర్‌లో ఉన్నటువంటి పెంటిపద్ర, జయరాంచంద్రపురం, తాళ్లభద్ర, అంబుసోలి, పద్మనాభపురం, కాలనీ, పాత జాతీయ రహదారి పరిసరాల్లో విద్యుత్ కోత ఉంటుందని, వినియోగదారులు గమనించాలని కోరారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సంబంధించి శనివారం ఇచ్ఛాపురంలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరిగిందని రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన్ దొర తెలిపారు. 828 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా, 642 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అందులో ఇచ్ఛాపురం నుంచి 132 మంది, కవిటి మండలం నుంచి 138 మంది, కంచిలి మండలం నుంచి 95 మంది, సోంపేట మండలం నుంచి 277 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. బ్యాలెట్ బాక్స్‌లను సోంపేట స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచడం జరిగిందన్నారు.

‘అప్రమత్తంగా వ్యవహరించాలి’


వాహన తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: ఎన్నికల నేపథ్యంలో అంతరాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అడిషనల్ ఎస్పీ ప్రేమ్‌కాజల్ సూచించారు. శనివారం సాయంత్రం పురుషోత్తపురం అంతరాష్ట్ర చెక్‌పోస్టుని సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు గుండా రాకపోకలు జరుపుతున్న వాహనాల వివరాలను నమోదు చేసే రికార్డులను పరిశీలించారు. అనంతరం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్న బెల్లుపడను పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి సలహాలు సూచనలు అందజేశారు.

‘వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలి’


ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సోంపేట: మండలంలోని బారువ మేజర్ పంచాయతీ ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలని సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను కోరారు. గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా గత ఐదు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి, కుటుంబాలకు అందిన లబ్ధిని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుజ్జి, ధర్మారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మంత్రి సతీమణి ఇంటింటా ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న సీదిరి శ్రీదేవి

పలాస: మండలంలోని బంటుకొత్తూరు పంచాయతీలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి ఇంటింటా ప్రచారం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద కూడా అక్కడ మహిళలు శ్రీదేవికి బొట్టుపెట్టి ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, రెండోసారి అప్పలరాజును గెలిపించుకుంటామని మహిళలు భరోసా ఇచ్చారు. చేసిన అభివృద్ధిని, అందుకున్న సంక్షేమ ఫలాలను మరిచిపోలేమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, జెడ్పీటీసీ మచ్చర త్నాలు ధనరాజు, సర్పంచ్ పిట్ట షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

‘జగనన్న పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం’


పోలేరులో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కంచిలి: రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వ పాలనలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు అన్నారు. మండలంలోని పోలేరు పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనను, వైఎస్సార్‌సీపీ నూతన మ్యానిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్ల చారుమతి, నేతలు బల్ల తిరుపతి, మల్లపురెడ్డి సంతోష్, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పార్టీ సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, దుర్గాసి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

‘మేలు చేసిన పార్టీని గెలిపిద్దాం’


పెదబాడాంలో ప్రచారం చేస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: గత ఐదేళ్లుగా ప్రజలకు అనునిత్యం మేలు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని సర్పంచ్ పీత మోహన్‌రావు అన్నారు. మండలంలోని పెదబడాం పంచాయతీలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పతకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి సీదిరి అప్పలరాజును గెలిపిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ చంద్రమోహన్, బూత్ కన్వీనర్ పాపారావు, గృహ సాధుధులు సావిత్రి, గణపతి, శక్తి కన్వీనర్ మీనమ్మ, వైస్ ప్రెసిడెంట్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

‘సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం’


ప్రచారం నిర్వహిస్తున్న నీలాపు లక్ష్మి తదితరులు

ఇచ్ఛాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని 14వ వార్డు కౌన్సిలర్ నీలాపు లక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నీలాపు ఢిల్లి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా


రాజీనామా లేఖలను చూపిస్తున్న వలంటీర్లు

వజ్రపుకొత్తూరు: మండలంలోని కంబారాయుడుపేట సచివాలయంలో ఎనిమిది మంది వలంటీర్లు తమ సేవలకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. శనివారం సచివాలయ కార్యదర్శి కె.శ్రీనివాసరావుకు తమ రాజీనామా లేఖలను అందించారు. రాజీనామా చేసిన వారిలో సత్య, ధనలక్ష్మీ, ఝాన్సీ, రాజేశ్వరి, పద్మలత, హారతి, శిరీష, గీత ఉన్నారు.

నేడు రాజయోగ సిద్ధి హోమం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 8వ వార్డు నర్సిపురం గ్రామంలో ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీరాజయోగ సిద్ధి హోమం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు డీసీసీబీ మాజీ డైరెక్టర్ సిర్ల రవిచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సివేద పండితులతో సమక్షంలో హోమం జరుగునని తెలిపారు.

• గుడ్ మార్నింగ్ బూర్జపాడు


గ్రామంలో పర్యటిస్తున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బూర్జపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర చేసిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, శనివారం ఉదయం గుడ్ మార్నింగ్ బూర్జపాడు అంటూ గ్రామంలోని ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. స్థానికులతో కాఫీ తాగుతూ మహిళలతో కలిసి ముగ్గులు వేశారు. ఈనెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ బుద్ద కల్యాణ్, గ్రామ నాయుడు దున్న ఆనంద్, కీలు ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా’


తులసిగాంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అజెండా అని పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్ అన్నారు. మండలంలోని తులసిగాం పంచాయతీ కేదారిపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ మోసపూరిత హామీలను నమ్మరాదని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, ఎంపీటీసీ సభ్యురాలు పిట్ట హేమలత, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, పిరియా జాగృతి, ఇసురు తులసీరామ్, ఇసురు యాధవరెడ్డి, మరడ వలసయ్య, కొంతాల కనకరాజు, ఇసురు పరుశురామ్, ఆశి కృష్ణారెడ్డి, తిప్పన నాగరాజు, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం


మందస గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం


రట్టి గ్రామంలో ప్రచారం

కాశీబుగ్గ: మందస మండలంలో ఉన్నటువంటి పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పంచాయతీ స్థాయిలో నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ప్రచారంలో ఇంటింటా తిరుగుతున్నారు. మందస పట్టణంలో, రట్టి గ్రామంలో మండల స్థాయి, ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

అక్రమ మద్యం నిల్వలపై దృష్టి


వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు


వజ్రపుకొత్తూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం నిల్వలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ డి.గంగాధరం అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి వెంకటపురం బ్రిడ్జి, లక్ష్మీపురం జంక్షన్ వద్ద పలు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. అలాగే సంబంధిత కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. అలాగే ఎన్నిక సమయంలో సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు, షాపులు, వాహనాలపై దృష్టి సారించాలన్నారు. అక్రమ మద్యం రవాణాపై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆయనతో పాటు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎంఆర్‌వీ అప్పారావు, పీవీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

‘మత్స్యకారుల అభ్యున్నతి జగన్‌తోనే సాకారం’


ఇద్దివానిపాలేంలో ప్రచారం నిర్వహిస్తున్న పిరియా సాయిరాజ్

కవిటి: రాష్ట్రంలోని మత్స్యకార గ్రామాలు, ప్రత్యేకించి సాంప్రదాయ మత్స్యకారుల అభ్యున్నతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాకారం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని ఇద్దివానిపాలేం, బట్టివానిపాలేం, చిన్న కర్రివాని పాలేం గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. గత ఐదేళ్లలో మత్యకార భరోసా ఒక్కొక్కరికీ సంవత్సరానికి రూ.10 వేలు చొప్పున, డీజిల్ సబ్సిడీ పెంపు, వేటలో మృతి చెందిన మత్స్యకారులకు అందించే బీమా పరిహారం పెంపు వంటి పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌దేనని గుర్తు చేశారు. ఇద్దివానిపాలేంలోనే దాదాపు 50 మంది లబ్ధిదారులు పునరావాస కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, ఎంపీటీసీలు ఎరిపిల్లి రామయ్య, దుద్ది సతీష్, పి.కృష్ణారావు, బర్రి ప్రకాష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత ఉత్సవాలు


పూజలందుకుంటున్న గ్రామదేవత మహా పోలమ్మ


అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

కంచిలి: మండలంలోని సిర్తలి గ్రామంలో గ్రామదేవత మహా పోలమ్మ సంబర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, వీధుల్లో రథాలను ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు.